పతంగుల సందడి

- నగరంలో అలరించిన ఇంటర్నేషనల్ కైట్స్ ఫెస్టివల్
- ఆకాశంలో రకరకాల పతంగులు కనువిందు
- ప్రత్యేక ఆకర్షణగా పక్షులు, దేశభక్తి,కార్టూన్స్ కైట్స్
- ఘనంగా సంక్రాంతి వేడుకలు
- ముచ్చటైన రంగురంగుల ముగ్గులు
- గంగిరెద్దుల విన్యాసాలు
- ఇంటింటా బంధువుల సందడి

సిటీబ్యూరో, జనవరి 15 (నమస్తే తెలంగాణ): సంక్రాంతి పండుగలో అత్యంత ఆహ్లాదభరిత ఘట్టం పతంగులు ఎగురవేయడం. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు కుటుంబ సమేతంగా పతంగులను ఎగురవేస్తూ సంతోషభరితంగా గడుపుతారు. మంగళవారం సంక్రాంతి పండుగ రోజున నగరవాసులు పతంగులు ఎగరవేస్తూ సందడి చేశారు. ఓ వైపు పరేడ్ గ్రౌండ్‌లో ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్ కొలువుదీరండంతో వేలాదిగా జనం తరలొచ్చి పతంగుల ఫెస్టివల్‌ను ఎంజాయ్ చేశారు. వివిధ దేశాల నుంచి వచ్చిన సుమారు 50 మంది కైట్ ప్లేయర్స్ వివిధ రకాల ఆకారాల్లో ఉన్న పతంగులను ఎగురవేసి నగరవాసుల్లో ఉత్సాహం నింపారు. మరోవైపు అక్కడే జరిగిన ఫుడ్ ఎగ్జిబిషన్ సైతం తీరొక్క రుచులను అందించడంతో నగరవాసులు తమకు నచ్చిన వంటకాలు కొనుగోలు చేసి రుచి చూశారు. మరోవైపు అపార్ట్‌మెంట్స్, భవంతులపై కుటుంబ సమేతంగా పతంగులను ఎగరవేస్తూ సంగీతాన్ని ఆస్వాదించారు.నదిలో ఈతలాడుతున్న కొంగ పతంగి, చిరుతపులి పతంగి, తామర పువ్వుల పంతుగులు, దేశభక్తిని చాటే ఆజాదీకాఅమృత్ మహోత్సవ్ పతంగులు, శంఖం ఊదుతున్నట్టుగా కనిపించే పతంగులు, దేవతల బొమ్మల పతంగులు ఆకాశంలో ఎగురుతూ అందరినీ కనివిందు చేశాయి.

మల్కాజిగిరి: బోయిన్‌పల్లిలో యువకులతో కలిసి పతంగులను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

శిల్పారామాల్లో సంక్రాంతి సంబురాలు

ఉప్పల్/కొండాపూర్, జనవరి 15 : మాదాపూర్,ఉప్పల్‌లోని శిల్పారామాల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. నగరవాసులు అధిక సంఖ్యలో పాల్గొని శిల్పారామంలో సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన గంగిరెద్దుల విన్యాసాలు, బుడబుక్కలు, జంగమదేవరులు, హరిదాసులు, ఎరుకలసానిలు, యక్షగానం, గారడీ గొంబె జనపద నృత్యాలను తిలికిస్తూ సందడి చేశారు.

ఖైరతాబాద్: నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్‌ప్లాజాలో ఏర్పాటు చేసిన కైట్ ఫెస్టివల్‌ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మనవడు, మనుమరాండ్లతో కలిసి ఆయన పతంగులు ఎగరవేసి సందడి చేశారు.



కాచిగూడ: కాచిగూడలో బీఆర్ఎస్ శ్రేణులు, స్థానికులతో పతంగిని ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్,తదితరులు



ఖైరతాబాద్:పీపుల్స్‌ప్లాజాలో గంగిరెద్దుల విన్యాసాల అనంతరం దానం చేస్తున్న ఎమ్మెల్యే తలసాని



సైదాబాద్ సెంట్రల్ బస్తీలో యువనాయకులు సుమంత్ గౌడ్, నాగరాజ్ ఆధ్వర్యంలో మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ అహ్మద్ బలాల స్థానికులు

ఉప్పల్ : గాలిపటం ఎగురవేస్తున్న కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్

ఉప్పల్: గంగిరెద్దులకు దానం చేస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

మేడ్చల్ పట్టణంలో డయాలసిస్ కేంద్రం

మేడ్చల్, జనవరి 15 : మేడ్చల్ పట్టణం, పరిసర ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రాన్ని ఈనెల 17న ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ప్రారంభించనున్నట్టు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ గురు భార్గవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు అభివృద్ధి పనులు ప్రారంభం

మేడ్చల్, జనవరి 15 : మేడ్చల్ పట్టణంలోని వివిధ వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, పూర్తయిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేయనున్నట్టు కమిషనర్ నాగిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.45 గంటలకు కార్యక్రమాలు ప్రారంభమవుతాయని ఆయన పేర్కొన్నారు.

రేపు ఉచిత వైద్యశిబిరం

కాప్రా, జనవరి 15: కాప్రాడివిజన్ ఆదిత్యానగర్‌లో ఈనెల 17న ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఏఎస్‌రావునగర్ సెంచరీ, శ్రీ శక్తి , కమలానగర్ స్పందన, కాప్రా కమలానగర్, బోడుప్పల్ గ్రీన్, ఆదిత్యనగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

మాంజాలో చిక్కుకున్న పావురం

కపోతాన్ని కాపాడిని మానవత్వం

వెంగళరావునగర్ కాలనీ మెయిన్ రోడ్డుపై మాంజా దారంలో చిక్కుకుని విలవిలలాడుతున్న పావురాన్ని చూసిన యూత్ నాయకులు అజ్జు,ఖలీద్‌లు జాలిపడి వెంటనే ఆ దారాలను విప్పి ఆ పావురాన్ని మళ్లీ ఆకాశంలోకి ఎగురవేశారు.

–వెంగళరావునగర్,జనవరి 15

సీతాఫల్‌మండి సెట్విన్ విస్తరణకు ఏర్పాట్లు

సెట్విన్ కేంద్రం అదనపు శ్లాబ్ నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ తదితరులు

సికింద్రాబాద్,జనవరి 15: సీతాఫల్‌మండిలోని సెట్విన్ కేంద్రం కార్యకలాపాలు విస్తరించి, రాష్ట్రంలో మోడల్ గా తీర్చిదిద్దుతామని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సీతాఫల్‌మండి సెట్విన్ కేంద్రం విస్తరణలో భాగంగా అదనపు స్లాబ్ నిర్మాణ పనులను పద్మారావు గౌడ్ బుధవారం ప్రారంభించారు. నిర్మాణంలో నాణ్యతతో పాటు అన్ని ట్రేడ్‌లకు అవసరమైన శిక్షణ కల్పించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను పద్మారావు గౌడ్ ఆదేశించారు.



అల్లూరికి ఎమ్మెల్యే మాధవరం నివాళి

సంక్రాంతిని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరు మండలం మైప గ్రామంలో స్థానిక క్షత్రియ సంఘం ప్రతినిధులతో కలిసి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

–బాలానగర్, జనవరి 15

క్రీడాకారులకు ఎమ్మెల్యే సన్మానం

క్రీడాకారులకు సమాజంలో ఎల్లప్పుడూ గౌరవం ఉంటుందని నాంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. బుధవారం నాంపల్లి ఎమ్మెల్యే కార్యాలయంలో పలువురు వెటరన్ ఫుట్‌బాల్ క్రీడాకారులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.

–మెహిదీపట్నం జనవరి 15

పార్థసారథికి ఎమ్మెల్యే తలసాని పరామర్శ

ఇటీవల ఇంట్లో ప్రమాదంలో కిందపడిపోయిన ఎస్ఆర్‌నగర్ శ్రీ శ్రీనివాస సమాజ సేవా ట్రస్ట్ అధ్యక్షులు, రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి డి.పార్థసారథిని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ బుధవారం పరామర్శించారు. తన ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. తలసాని వెంట ఎస్ఆర్‌నగర్ వయోధికుల మండలి అధ్యక్షులు బీ.పీ.దూబే, ప్రధాన కార్యదర్శి కృష్ణదేవ్‌గౌడ్, ఉపాధ్యక్షులు అనంతరెడ్డి, సలహాదారులు మాణిక్‌రావు పాటిల్, రాములు, జయప్రసాద్ తదితరులున్నారు.

– అమీర్‌పేట్, జనవరి 15

త్వరలో డీఎన్ఎం కాలనీలో పర్యటిస్తా

బేగంపేట/అమీర్‌పేట్, జనవరి 15: సనత్‌నగర్ డీఎన్ఎం కాలనీలో పేరుకుపోయిన సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ దృష్టికి బుధవారం తీసుకువచ్చారు. కాలనీలో పారిశుధ్య సమస్యలతో పాటు అర్ధరాత్రుల్లో ఆకతాయిల ఆగడాల వల్ల తలెత్తుతున్న ఇబ్బందులను కాలనీ వాసుల ప్రస్తావించారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను సానుకూలంగా విన్న ఎమ్మెల్యే తలసాని సనత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులుతో ఫోన్‌లో మాట్లాడుతూ డీఎన్ఎం కాలనీలో ఆకతాయిల ఆగడాలను సీరియస్‌గా తీసుకోవాలని, అర్ధరాత్రుల్లో పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే తలసానిని కలిసిన వారిలో జామా మసీదు జాఫ్రి (సనత్‌నగర్) మసీదు అధ్యక్షులు సయ్యద్ నొమానుద్దీన్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు షంషీర్ బేగ్, మహ్మద్ ఇలియాస్, రషీద్‌ఖాన్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో సమావేశమైన సనత్‌నగర్ డివిజన్ డీఎన్ఎం కాలనీవాసులు

వైభవంగా మల్లన్న కల్యాణోత్సవం

మల్లన్న స్వామివారికి పట్టువస్త్రాలను తీసుకొస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్ దంపతులు

కవాడిగూడ, జనవరి 15: భోలక్‌పూర్ బాకారంలోని చారిత్రక శ్రీబ్రమరాంభ మల్లికార్జున స్వామి జాతర వైభవంగా సాగుతున్నది. జాతలో భాగంగా బుధవారం మల్లన్న స్వామివారి కల్యాణోత్సవానికి ముఖ్య అతిథిగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ దంపతులు హాజరై స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎం.ఎన్.శ్రీనివాసరావు, నాగేష్ ముదిరాజ్ స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొని పూలాభిషేకం చేశారు. ఒగ్గు పూజారుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మేనేజింగ్ ట్రస్టీ నల్లవెల్లి అంజిరెడ్డి దంపతుల భోనాన్ని స్వామివారికి నైవేద్యంగా నివేదించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాచర్ల పద్మజ, ముచ్చకుర్తి ప్రభాకర్, కరికె కిరణ్, బింగి నవీన్, రజనీకాంత్ గౌడ్, ముప్పిడి నర్సింగ్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

కందుకూరు మండల పరిషత్ హాల్‌లో మాట్లాడుతున్న ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి

శామీర్‌పేట: వార్డు ఆఫీసర్లతో సమావేశంలో మాట్లాడుతున్న తూంకుంట మున్సిపాలిటీ కమిషనర్ వెంకటగోపాల్

శామీర్‌పేట/కందుకూరు, జనవరి 15: రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 16 నుంచి 20వ తేదదీ వరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతనంగా రేషన్ కార్డుల మంజూరుపై గ్రామ స్థాయిలో సర్వేను నిర్వహిస్తున్నట్లు తూకుంట మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్,ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి సుధారాణిలు తెలిపారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని వారు సూచించారు. బుధవారం మండల పరిషత్ సమావేశపు హాల్‌లో పంచాయతీల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు,ఐకేపీ సీలు, ఈసీ, ఫీల్డ్ అసిస్టెంట్‌లకు సమీక్షా సమావేశం నిర్వహించారు.అదేవిధంగా తూంకుంట మున్సిపాలిటీలో బుధవారం వార్డు ఆఫీసర్లతో రెవెన్యూ విభాగం సర్వే ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరిత, తహసీల్దారు గోపాల్,ఎంపీఎచ్ గీత, ఆర్‌డబ్లూస్ డీఈ జగన్‌మోహన్‌రెడ్డి, అధికారులు,మేనేజర్ శ్రవణ్‌కుమార్, డీఈఈ సునీత, ఆర్ఐ భాస్కర్, ఎస్ఐ రేణుక, వార్డు ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

కీసర: ఓ ఇంటి ముందు వేసిన ముగ్గు

క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

శామీర్‌పేట, జనవరి 15: ఏ క్రీడాలోనైనా గెలుపు ఓటములు సహజమని మారథాన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి అన్నారు. బొమ్మరాశిపేటలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో మంగళవారం పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అతిథులు దేవేందర్‌రెడ్డి, ప్రభుకుమార్, రామస్వామి, చౌహాన్, నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

విజేతలకు ట్రోఫీని అందజేస్తున్న మారథాన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి

కురుమలు అన్ని రంగాల్లో ఎదగాలి

కురుమలు అన్ని రంగాల్లో ఎదగాలని అరెమైసమ్మ ఆలయ నిర్మాణ కర్త బండ సురేశ్ కురుమ పేర్కొన్నారు.బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని సంధ్యనగర్‌లో కార్పొరేషన్ కురుమ సంఘం క్యాలెండర్‌ను ఆయన బుధవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రమేశ్ కుమార్ కురుమ,లక్ష్మణ్‌కురుమ తదితరులు పాల్గొన్నారు. – బండ్లగూడ,జనవరి 15:

ఉప్పల్: బుధవారం శిల్పారామంలో నృత్యం చేస్తున్న కళాకారులు

కొండాపూర్: నృత్య ప్రదర్శనలిస్తున్న కళాకారులు